

బోట్ల దగ్ధంపై కేసు

నిడదవోలు రూరల్: మండలంలోని పెండ్యాల సమీపంలో గోదావరి నదిలో నిలుపుదల చేసిన మూడు బోట్లను గుర్తుతెలియని వ్యక్తులు దగ్ధం చేసిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు సమిశ్రగూడెం ఎస్సై షేక్ సుభానీ శుక్రవారం తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం ఆత్రేయపురం మండలం వెలిచేరు గ్రామ నివాసి కర్రి వెంకటస్వామికి చెందిన మూడు బోట్లు గోదావరి నదిలో నిలుపుదల చేశారు. ఈనెల 19వ తేదీ రాత్రి గుర్తుతెలియని వ్యక్తుల ఆ బోట్లు తగలబెట్టడంతో రూ.12 లక్షల నష్టం వాటిల్లినట్లు బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

గోదావరిలో దూకి దంపతుల ఆత్మహత్య

కొవ్వూరు: ఏ కష్టమొచ్చిందో, ఎవరి వల్ల కష్టమొచ్చిందో గాని వృద్ధ దంపతులు గోదావరిలోకి దూకి బలవన్మరణానికి పాల్పడ్డారు. ఏలూరు జిల్లా ఏలూరు నగరానికి చెందిన కేదారి కొండలరావు (65), ఆయన భార్య ఉమా మల్లేశ్వరి (55) తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులోని గోష్పాద క్షేత్రం వద్ద గోదావరి నదిలో శుక్రవారం ఉదయం విగత జీవులుగా తేలియాడుతూ కనిపించారు. దీనిపై స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఆ మృతదేహాలను పోలీసులు వెలికి తీసి పోస్టుమార్టానికి కొవ్వూరు ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలంలో లభించిన పెన్షనర్స్ అసోసియేషన్ కార్డు ఆధారంగా మృతదేహాలను గుర్తించినట్టు కొవ్వూరు పట్టణ సీఐ ఏఎల్ఎస్ రవికుమార్ తెలిపారు. మృతుడు కొండలరావు ఆంధ్రాబ్యాంక్‌లో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. భార్య ఉమామల్లేశ్వరి గృహిణి. ఈ దంపతులకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమార్తెకు వివాహమై ప్రస్తుతం అమెరికాలో స్థిరపడినట్టు మృతుల కుటుంబ సభ్యులు తెలిపారు. కుమారుడికి ఇంకా వివాహం కాలేదు. అతని వల్లే ఈ దంపతులు ఇబ్బందులు ఎదుర్కొన్నట్టు తెలియవచ్చింది. ఆ దంపతులు గురువారం ఏలూరులోని ఇంటి నుంచి బయలుదేరినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల వారు ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని భావిస్తున్నట్లు మృతుడికి వరుసకు సోదరుడైన వెంకటరమణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.





డి.జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి., ప.గో.జిల్లా, ఏలూరు, బ్రాంచ్ : తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్

బహిరంగ వేలము ప్రకటన

[illegible]

క్ర.సం.	ఋ.ఖా.నెం.	ఋణము పొందినవారి పేరు	ఆస్తి ఉన్న గ్రామం	సర్వే నెం.	విస్తీర్ణం	సరి హద్దులు	చెల్లించవలసిన బకాయి	వేలము వేయు తేదీ, సమయం, స్థలము
1.	[illegible]	[illegible]	[illegible]	53/3	[illegible]	[illegible]	[illegible]	ది.25.01.2023, ఉ.10.00లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
2.	[illegible]	[illegible]	[illegible]	[illegible]	242	[illegible]	[illegible]	ది.25.01.2023, ఉ.10.30లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
3.	[illegible]	[illegible]	[illegible]	[illegible]	242	[illegible]	[illegible]	ది.25.01.2023, ఉ.11.00లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
4.	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	ది.25.01.2023, ఉ.11.30లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
5.	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	ది.25.01.2023, మ.12.00లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
6.	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	ది.25.01.2023, మ.12.30లకు తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
7.	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	ది.25.01.2023 [illegible]
8.	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	ది.25.01.2023 [illegible]
9.	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	ది.25.01.2023 [illegible]
10.	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	ది.25.01.2023 [illegible]
11.	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	ది.25.01.2023 [illegible]

షరతులు: [illegible]

స్థలం: తాడేపల్లిగూడెం
తేది: 10-01-2023



పట్టణాభివృద్ధే ధ్యేయంగా పలు నిర్మాణాలు

నిడదవోలు: వార్డుల్లో సీసీ రోడ్లు, పక్కా డ్రైన్ల నిర్మాణం వంటి పనులు చేపడుతూ పట్టణాభివృద్ధికి కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అన్నారు. మున్సిపల్ సాధారణ నిధులు, 15వ ఆర్థిక సంఘ నిధులు రూ.13.60 లక్షల వ్యయంతో పట్టణంలోని 09, 11,12, 20 వార్డులో నిర్మించే డ్రైన్లకు శుక్రవారం ఆయన భూమిపూజ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చిలకల శారదాదేవి, పువ్వల రతీదేవి, బిర్రై పార్వతి, గుర్రం శాంతిశ్రీ , ఎండీ షకీరాబేగం, ఆరుగొల్లు వెంకటేశ్వరరావు, కామిశెట్టి వెంకట సత్యనారాయణ, గోపిరెడ్డి శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నాయకులు చిలకల మల్లికార్జునరావు, ఎండీ ఫయాజ్, అప్సర్ జానీబేగ్, ఎస్‌కే జాకీర్, ఎండీ ఆరిఫ్, మున్సిపల్ ఏఈ వెంకటేష్ పాల్గొన్నారు.

900 కిలోల రేషన్ బియ్యం సీజ్

తాళ్లపూడి: మండలంలోని వేగేశ్వరపురంలోని ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 900 కిలోల రేషన్ బియ్యాన్ని అధికారులు సీజ్ చేసి, బాధ్యులపై 6 ఏ కేసు నమోదు చేశారు. ఆ గ్రామంలోని వెంపా సత్యనారాయణ ఇంట్లో 25 బస్తాలుగా ఉన్న ఈ బియ్యాన్ని గుర్తించామని సివిల్ సప్‌లై డీటీ సునీత తెలిపారు.రేషన్ బియ్యాన్ని కొనడం అమ్మడం చట్టరీత్యా నేరమని ఆమె తెలిపారు.

కలవలపల్లిలో 10 క్వింటాళ్లు

చాగల్లు: మండలంలోని కలవలపల్లి గ్రామంలోని ఓ ఇంటి ఆవరణలో అక్రమంగా నిల్వ చేసిన 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని శుక్రవారం గుర్తించి, స్వాధీనం చేసుకున్నట్టు సివిల్ సప్లయిస్ డిప్యూటి తహసీల్దార్ కె.సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా అదే గ్రామానికి చెందిన టి.ఫణికుమార్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు.

డ్రైనేజీలో పడి వృద్ధుడి మృతి

దేవరపల్లి: స్థానికుడైన మాధవరపు త్రిమూర్తులు (65) అనే వృద్ధుడు ప్రమాదవశాత్తూ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద గల డ్రైనేజీలో పడి మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం త్రిమూర్తులు దేవరపల్లిలోని వినాయకుడి గుడి వద్ద బజ్జీల బండి నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం ఉదయం డ్రైనేజీలో మృతదేహం ఉన్నట్టు వైద్యాధికారి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై మృతదేహాన్ని పరిశీలించి, అది మాధవరపు త్రిమూర్తులుగా గుర్తించినట్టు ఎస్‌ఐ కె. శ్రీహరిరావు తెలిపారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

గణనాథునికి సువర్ణ నేత్రాల సమర్పణ

నల్లజర్ల: స్థానిక కూడలిలో కొత్తగా నిర్మించిన వరసిద్ధి వినాయక ఆలయంలోని విగ్రహానికి ఇక్కడి ఆంజనేయ మెస్ అధినేత కరుటూరి దుర్గాప్రసాద్, ఆయన భార్య కళావతి, కుమారులు బాలవంశీ, సప్త సందీప్‌లు శుక్రవారం బంగారు నేత్రాలు సమర్పించారు. వాటి విలువ రూ.45 వేలు. ఈ సందర్భంగా దాతలు ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ అధ్యక్షుడు ఇనగళ్ళ శ్రీను, సభ్యులు నక్కా సత్తిబాబు, మద్దిపాటి గంగాధర్, గన్నిన సుబ్బారావు, గంటా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
APEWIDC, EAST GODAVARI DIVISION

Tenders invited from contractors for NIT No.50 to 51/2022-23, Dt : 20-01-2023 in 3 Districts (Kakinada, East Godavari & Konaseema) for 2 works Est. cost varies from Rs. 9.00 Lakhs to Rs. 10.00 Lakhs.

Last date for receipt of tender Dt: 30-01-2023 upto 4:00 PM

Note : For further details can be viewed at https://tender.eprocurement.gov.in or contact 0884-2378457

V.LAKSHMANA REDDY
Executive Engineer, APEWIDC, Kakinada

KITS COLLEGE OF PHARMACY FOR WOMEN
TIRUPATHI (V), DIVILI, PEDDAPURAM (M), E.G.Dist. A.P.-533 433
Approved by AICTE & PCI New Delhi, Affiliated to JNTUK, Kakinada

B.Pharmacy (Spot & Management) Admissions Notification

Applications are invited from the qualified/eligible students for Admission in to B.Pharmacy for the Academic year 2022-23. The last date for submission of filled in application for Management Quota is 22-01-2023 & Spot admissions is 24-01-2023. Admissions will be made as per the guidelines of APSCHE. For more details contact : 98661 87555, 95507 45315

Date: 19.01.2023 Sd./PRINCIPAL

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
LIC HFL LIC HOUSING FINANCE LTD
#7-30-20, జీవన్ జ్యోతి బిల్డింగ్, మెయిన్ రోడ్డు,
రాజమండ్రి-533101, ఫోన్ నెం.0883-2461140, 2464268

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) వారి యొక్క అధీకృత అధికారిగా ఉన్న ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 నందు చెప్పబడిన నిబంధనలు మరియు అందలి సెక్షన్ 13(12) తో కలిపి చదవబడే విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 3 క్రింద తమకు లభించిన అధికారములను వినియోగించుకొంటూ ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేసియున్నారని ఇందుమూలముగా తెలియజేయడమైనది. అయినప్పటికినీ మా నోటీసులు నందు చెప్పబడిన బకాయి మొత్తములను ఈ ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) చెల్లింపులో విఫలమైనందున, ఈ దిగువ చెప్పబడిన సంతకందారుడు, ఈ దిగువ చెప్పిన ఆస్తులను సదరు పై చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 తో కలిపి చదవబడే నిబంధన 8 క్రింద **భౌతికముగా స్వాధీనము** చేసికొనియున్నారు.

క్ర సం	లోన్ నెం. / ఋణగ్రహీత / సహ-ఋణగ్రహీత యొక్క పేరు	ఆస్తులు చిరునామా మరియు ప్లాట్ ప్రదేశము / భూమి యొక్క యు.డి.ఎస్	రిజర్వు ధర	ధరావత్తు (రిజర్వు ధరలో 10%)	బ్యాంక్ వివరములు (ధరావత్తు జమ చేయవలసిన)
1)	లోన్ ఖాతా నెం. 711200005646 ఋణగ్రహీత పేరు : శ్రీ కడియం రవి, ఫ్లాట్ నెం.304, శ్రీ సాయి కస్తూరి ఎన్‌క్లేవ్, ఎస్‌వీఎన్ నగర్ రింగ్ రోడ్డు, విజయనగరం ఏరియా ఆఫీస్ : రాజమండ్రి సంప్రదించుటకు ఫోన్ : 9490888565	తూర్పు గోదావరి జిల్లా, కోరుకొండ రోడ్డు, చెరుకూరి సుబ్బారావు నగర్ లేఅవుట్, డోర్ నెం.64-35-26/10, ఆర్ ఎస్ నెం. 62/2 లోని 345.66 చ॥గ॥ల స్థలము. హద్దులు : ఐటమ్ నెం.1 : ప్లాట్ నెం.39 దక్షిణం వైపు 311.11 చ॥గ॥లకు హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.40 స్థలము-70 అ॥లు, పడమర : ప్లాట్ నెం.38 స్థలము-70 అ॥లు, ఉత్తరం : అందలి 2వ ప్రతి, దక్షిణం : 40 అ॥లు వెడల్పు లేఅవుట్ ప్లాన్ రోడ్డు. ఐటమ్ నెం.2 : ప్లాట్ నెం.39 దక్షిణం వైపు త్రిభుజంగా ఉన్న 34.44 చ॥గ॥లకు హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.40 స్థలము-15.6 అ॥లు, పడమర : త్రిభుజం, ఉత్తరం : ఐరుల స్థలం, దక్షిణం : 40 అ॥ల ఐటమ్ నెం.1	రూ. 1,27,00,000/-	రూ. 12,70,000/-	Account Number:- HFLESEVWRJ05646 IFSC Code:- UTIB0CCH274 Property Id : SEVWRJ05646
			బిడ్ పెంపుదల మొత్తం రూ.20,000/-		
2)	లోన్ ఖాతా నెం. 711200005251 ఋణగ్రహీత పేరు : శ్రీ మేడి వీర వెంకట గణేష్, బొమ్మూరు, రాజమండ్రి రూరల్, తూ॥గో॥జిల్లా ఏరియా ఆఫీస్ : రాజమండ్రి సంప్రదించుటకు ఫోన్ : 9490888565	తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి రూరల్, బొమ్మూరు, జీపీజీర్ రోడ్డు, డోర్ నెం.102-1-8/1 సమీపమున, ఆర్ ఎస్ నెం.165/1, మొత్తం విస్తీర్ణం 157 చ॥గ॥, ప్లాట్ నెం.1కు నరి హద్దులు : తూర్పు : 30' రోడ్డు, పడమర : 34.1 అ॥ల స్థలము సిహెచ్ సత్యనారాయణ గారి స్థలం. ఉత్తరం : 44.8 అ॥ల రోడ్డు, దక్షిణం : 51 అ॥ ప్లాట్ నెం.2కు చెందిన స్థలం.	రూ. 38,00,000/-	రూ. 3,80,000/-	Account Number:- HFLESEVWRJ05251 IFSC Code:- UTIB0CCH274 Property Id : SEVWRJ05251
			బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/-		

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://www.bankeauctions.com
ఆస్తులు తనిఖీ కొరకు తేదీ & సమయం	01.02.2023 ఉ॥ 11.00 గం॥ల నుండి 3.00 గం॥ల మధ్యన
టెండరు / సీల్డ్ బిడ్ సమర్పించుటకు చివరి తేదీ	04.02.2023 సా॥ 05.00 గం॥ల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేదీ	06.02.2023 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 3.00 గం॥ల వరకు (with auto extension)

ఇ-వేలం ద్వారా విక్రయం చేయు పైన చెప్పబడిన అసెట్స్ / ఆస్తులు (సర్ఫేసి, చట్టం 2002 నందు నియమములు మరియు నిబంధనలకు లోబడి మరియు తదుపరి చెప్పిన నిబంధనలు) కొరకు జారీ చేసిన ఈ బహిరంగ ప్రకటనతో పాటుగా, ఎల్.ఐ.సి. హెచ్.ఎఫ్.ఎల్ వారు సీల్డ్ కవరు/లు లేదా ఆన్‌లైన్ విధానం ద్వారా పైన చెప్పబడిన ఆస్తులను **"ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే"** మరియు **"అక్కడ ఏమి ఉన్నదో అదే"** ప్రాతిపదిక పై కొనుగోలు చేయుటకు ఆసక్తి గల బిడ్డర్ల నుండి ఆఫర్లను ఆహ్వానించుచున్నారు.

వేలం ద్వారా విక్రయం యొక్క నియమములు & నిబంధనలు ఈ దిగువ చెప్పబడినవి

1) "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే", "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ప్రశ్నించ వీలులేని", ప్రాతిపదిక పై మాత్రమే ఇ-వేలం నిర్వహించబడును మరియు "ఆన్‌లైన్" విధానము ద్వారా ఇ-వేలం ఎల్.ఐ.సి హౌసింగ్ ఫైనాన్స్ వారిచే ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి., వారిచే నిర్వహించబడును.
2) ఆసక్తి గల బిడ్డర్లు తమ పేర్లను దయచేసి మా పోర్టల్ https://bankeauctions.com నందు నమోదు చేసుకొనవలెను మరియు వారి యొక్క యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌లను ఉచితముగా పొందవచ్చును. ఇ-వేలం విధానం ద్వారా పాల్గొనుటకు ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఆసక్తి గల అర్హత కలిగిన బిడ్డర్లు మా సర్వీసు ప్రొవైడరు మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి., సంప్రదించగలరు. సంప్రదించు వ్యక్తి : శ్రీ ధరణీ కృష్ణ, ఫోన్ నెం.99481 82222, ఇ-మెయిల్ : andhra@c1india.com. ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీ ఫోన్ : 9348222077.
3) ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి.," at https://bankeauctions.com. వారి వెబ్‌సైట్ దర్శించి వేలం ద్వారా విక్రయం చేయు ఆస్తులు యొక్క పూర్తి వివరములు మరియు అందలి పూర్తి నియమములు మరియు నిబంధనలు తెలుసుకొనవచ్చును.

తేది : 20.01.2023, ప్రదేశం : రాజమండ్రి
సం/-అధీకృత అధికారి, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం. 26-15-150, [illegible]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

[illegible]

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరములు

[illegible]

రిజర్వుధర: రూ. 1,29,00,000/-	ధరావత్తు: రూ. 12,90,000/-	బిడ్ పెంపుదల: రూ. 1,30,000/-

[illegible]

రిజర్వుధర: రూ. 4,20,00,000/-	ధరావత్తు: రూ. 42,00,000/-	బిడ్ పెంపుదల: రూ. 4,00,000/-

[illegible] www.mstcecommerce.com [illegible] www.unionbankofindia.co.in [illegible]

తేది : 12.01.2023

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

FLAT FOR SALE
[illegible] 2 BHK [illegible] 94403 03936

LAND FOR SALE
[illegible] 89858 27040

PLOT FOR SALE
[illegible] 8500108888. [illegible] JK Infra [illegible] 9985895972, 8392535454

Services

BUSINESS OFFER
We Super Stockist of FMCG Products of Masalas & Deserts is looking for District wise Distributors in TS & AP. www.mleps.in Cont: 70329 43367

GOLD FINANCE
[illegible] 99 12 72 1888 [illegible] 81795 84939 [illegible] 88024 89999 [illegible] 76508 91999

HEALTH CARE

ఆయుర్వేదం
[illegible]

OLDAGE HOME
[illegible]

Wanted
[illegible]
An opportunity for House wives, retired & passionate aspirants to work with Kotak Group, Flexible work hours with good pay and benefits Meet us for further details on 21/1/2023 @ 4:00 PM. Contact : 9618071221 / 9985037247
[illegible]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు
సాక్షి క్లాసిఫైడ్స్
వాలుకు లైనుకు రూ. 400/-
అదనపు లైనుకు రూ. 90/-
GST 5% Extra
సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం.
ఫోన్: 0883-2483010

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన అవసరం

- ఎంవీఐ భీమారావు
- నేడు కొవ్వూరు మోటార్ సైకిళ్ల ర్యాలీ
- డ్రైవర్లకు నిడదవోలు, కొవ్వూరుల్లో అవగాహన సదస్సులు



కొవ్వూరులో రోడ్డు భద్రతా వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంవీఐ భీమారావు,ఆటో డ్రైవర్లు

కొవ్వూరు: రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు రహదారి భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నామని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్(ఎంవీఐ) బి.భీమారావు చెప్పారు. రోడ్డు భద్రతా వారోత్సవాల పోస్టర్‌ను శుక్రవారం పట్టణంలోని ఎంవీఐ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆటో యూనియన్ల లీడర్లు, డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వారికి వివరించారు. వారోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం కొవ్వూరు మినీ బైపాస్ రోడ్డులోని డ్రైవింగ్ స్కూల్ పక్కనే గల ప్రాంగణంలో ఆర్టీసీ, వివిధ వాహనాల డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు, డ్రైవింగ్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెళకువలపై అవగాహన కల్పిస్తామన్నారు. అనంతరం ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ప్రాముఖ్యతను తెలియజేసేందుకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. బైపాస్ రోడ్డు నుంచి మెయిన్ రోడ్డు మీదుగా ఆర్డీవో కార్యాలయం మీదుగా టోల్ గేట్ జంక్షన్ వరకూ ర్యాలీ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వాసులతో పాటు, వాహనదారులు కూడా భాగస్వాములు కావాలని కోరారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వాహనదారులకు టోల్‌గేట్ జంక్షన్ వద్ద గులాబీ పూలు, చాకెట్లు ఇచ్చి అవగాహన కల్పిస్తామని ఎంవీఐ తెలిపారు. అలాగే లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం నిడదవోలులో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహిస్తామన్నారు. రోడ్డు భద్రతపై కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఎంవీఐ ఎండీ జమీర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అవశేషాలు లేని పొగాకుకు మంచి ధర

దేవరపల్లి: పురుగు మందుల అవశేషాలు లేని పొగాకుకు అంతర్జాతీయ మార్కెట్లో మంచి ధర లభిస్తోందని పీఎస్ఎస్ పొగాకు ఎగుమతి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి.శ్రీరామచంద్రరావు అన్నారు. దేవరపల్లి పొగాకు వేలం కేంద్రం పరిధిలోని యర్నగూడెం, సంగాయగూడెం గ్రామాల్లో సాగు చేస్తున్న పొగాకు తోటలను, క్యూరింగ్ చేసిన పొగాకు నాణ్యతను శుక్రవారం శ్రీరామచంద్రరావు, డైరెక్టర్ కావ్య, లీఫ్ మేనేజరు రఘు పరిశీలించారు. ఈ సందర్భంగా సంగాయగూడెం వేలం కేంద్రం రైతు సంఘం అధ్యక్షుడు కరుటూరి శ్రీనివాస్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీరామచంద్రరావు మాట్లాడారు. పురుగు మందుల అవశేషాలు ఉన్న పొగాకును కొనే పరిస్థితి లేదన్నారు. తమ సంస్థ ద్వారా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పొగాకు కొనుగోలు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తున్నట్టు చెప్పారు. గతేడాది ఎస్ఎల్ఎస్‌లో 5.5 మిలియన్ల కిలోలు పొగాకు కొనుగోలు చేసినట్టు చెప్పారు. ఏటా పొగాకు క్యూరింగ్ సమయంలో వేలం కేంద్రాల్లో పర్యటించి, పొగాకు తోటలు, క్యూరింగ్ చేసిన పొగాకు రంగు, నాణ్యతను పరిశీలించి విదేశాలకు శాంపిల్స్ పంపిస్తామన్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఈ ఏడాది 48 నుంచి 50 మిలియన్ల కిలోల ఎస్ఎల్ఎస్ పొగాకు ఉత్పత్తి అవుతుందని అంచనా వేస్తున్నట్టు చెప్పారు. పొగాకు తోటలు, నాణ్యత బాగున్నాయన్నారు.

పథకాలతో ప్రతి కుటుంబానికీ మేలు

- హోం మంత్రి తానేటి వనిత
- కొవ్వూరు 19వ వార్డులో గడప గడపకూ..



కొవ్వూరు 19వ వార్డు వాసులకు ప్రభుత్వం ద్వారా చేకూరిన లబ్ధిని వివరిస్తున్న హోం మంత్రి తానేటి వనిత, కలెక్టర్ మాధవీలత



దేవరపల్లి మండలం ధుమంతునిగూడెంలో మహిళకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

కొవ్వూరు: సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ప్రజలందరూ మరోసారి ఆదరించాలని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత కోరారు. పట్టణంలోని 19వ వార్డులో శుక్రవారం ఉదయం ఆమె గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వనిత ఇంటింటికీ వెళ్లి ఏమైనా సమస్యలున్నాయా? అని ప్రతి ఒక్కరినీ అడిగి తెలుసుకున్నారు. అన్ని వర్గాలకు మేలు చేకూరుస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. జిల్లా కలెక్టర్ కె.మాధవీలత, మునిసిపల్ చైర్‌పర్సన్ భావన రత్నకుమారి, వైస్ చైర్‌పర్సన్ గంధ్రోతు అంజనీదేవి, మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ, వైఎస్సార్‌సీపీ పట్టణశాఖ అధ్యక్షుడు రుత్తల భాస్కరరావు, గౌరవాధ్యక్షుడు నగళ్లపాటి శ్రీనివాస్, మండలశాఖ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయండి : దేవరపల్లి: తాగునీటికి తీవ్ర ఇబ్బంది పడుతున్నామని, పక్క గ్రామం వెళ్లి మినరల్ వాటర్ తెచ్చుకుంటున్నామని ధుమంతునిగూడెం వాసులు గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు వద్ద వాపోయారు. మండలంలోని ధుమంతునిగూడెం సుబ్బరాయపురంలో రెండో రోజు శుక్రవారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గడపగడపకూ వెళ్లిన ఎమ్మెల్యే వెంకట్రావుకు ప్రజలు పలు సమస్యలు వివరించి, వాటిని పరిష్కరించాలని కోరారు. మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి మంచినీటిని సరఫరా చేస్తామని, స్థలం చూపిస్తే మండల పరిషత్ నిధులతో షెడ్డు నిర్మించి, త్వరలో మంచినీటి సమస్య పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విద్యుత్తు స్తంభాలు రోడ్డుపై ఉండడం వల్లల ఇబ్బంది పడుతున్నామని, స్తంభాలు మార్చాలని ప్రజలు కోరారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని విద్యుత్తు శాఖ అధికారులను ఎమ్మెల్యే వెంకట్రావు ఆదేశించారు. రోడ్లు, డ్రైనేజీలను నిర్మాణం చేయాలని ప్రజలు కోరారు. గడపగడపకు వెళ్లి ఎమ్మెల్యే వెంకట్రావు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఓ వృద్ధురాలు గృహం కావాలని కోరగా, వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. సెంటర్లో బస్టాండ్ నిర్మిస్తున్నట్టు ఎమ్మెల్యే చెప్పారు.కార్యక్రమంలో సర్పంచ్ శ్రీరంగం అనంతలక్ష్మి, ఎంపీపీ కేవీకే దుర్గారావు, జెడ్పీటీసీ సభ్యురాలు పొట్టి స్వర్ణలత, వైస్ ఎంపీపీ సాదే సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యులు కడలి చిట్టిబాబు, సత్తి జగదీశ్వరరెడ్డి, వైఎస్సార్ సీపీ మండలశాఖ అధ్యక్షుడు కూచిపూడి సతీష్, జిల్లా కార్యదర్శి గడా రాంబాబు, తహసీల్దార్ రామకృష్ణ, ఎంపీడీఓ ఉమామహేశ్వరశర్మ, ఈఓపీఆర్డీ రామచంద్రరావు, విద్యుత్ శాఖ ఏఈ కె.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



